# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

శనివారం 2 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 2, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 8
PAGES




భూపాలపల్లిలో ఎస్పీతో కలిసి కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా

8

## కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

- ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలి
- ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు
- 23 రౌండ్లు.. 14 టేబుళ్ల ఏర్పాటు
- భూపాలపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా




భూపాలపల్లి మండలం గొర్లవీడులో ఓట్ల కోసం క్యూలో నిల్చున్న మహిళలు(ఫైల్)



# భూపాలపల్లి@82%

## నియోజకవర్గంలో పోలింగ్ శాతమిదీ

- 56 సెంటర్లలో 90 శాతంపైనే..
- జిల్లా కేంద్రంలోని ఏడు సెంటర్లలో అతి తక్కువగా..
- పట్టణంలో 50 నుంచి 55 శాతమే..
- ఇది ఎవరికి అనుకూలిస్తుందోనని పట్టణంలో చర్చ
- గత ఎన్నికల కన్నా స్వలంగా తగ్గిన పోలింగ్

భూపాలపల్లి నియోజకవర్గంలో 82.02 శాతం ఓట్లు పోలయ్యాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 2,73,633 మందికి 2,24,432 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2018 ఎలక్షన్‌లో 82.13 శాతం ఓట్ల పోలింగ్ నమోదు కాగా, ఈ ఎన్నికల్లో స్వలంగా తగ్గింది. ఈసారి మొత్తం 317 కేంద్రాల్లో 56 సెంటర్లలో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఏడింటిలో 50 శాతం లోపు, 225 సెంటర్లలో 80 శాతానికిపైగా ఓట్లు వేశారు. అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే జిల్లా కేంద్రంలో అతి తక్కువ పోలింగ్ జరిగింది. ఇక్కడ గత ఎలక్షన్‌లో 65 శాతం పోలింగ్ నమోదు కాగా, ఇప్పుడు 50 నుంచి 55 శాతం ఓటింగ్ నమోదైంది. ఇది ఎవరికి అనుకూలిస్తుందోనని పట్టణంలో చర్చనీయాంశమైంది.

- జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 1(నమస్తే తెలంగాణ)

2లో

## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

'ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధిస్తుంది.. మళ్లీ కేసీఆరే మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారు' అని బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపడుతుందని, 1957 నుంచి ఇలానే జరుగుతూ వస్తున్నదని చెప్పారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

- స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 1

- మూడోసారీ కేసీఆరే ముఖ్యమంత్రి
- స్టేషన్ ఘన్‌పూర్‌లో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వస్తది
- 1957నుంచి ఇదే రిపీట్
- ఇక్కడ బీఆర్ఎస్ విజయం ఖాయం
- బీఆర్ఎస్ శ్రేణులు శక్తికి మించి పనిచేశాయి
- వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటా
- స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

మధ్యపేజీలో



మాట్లాడుతున్న బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి

## భారీ మెజార్టీతో గెలుస్తా

- మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఖాయం
- నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

మధ్యపేజీలో

సీఎం కేసీఆర్, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఐదోసారి భారీ మెజార్టీతో గెలుస్తానని వరంగల్ పశ్చిమ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ధీమాగా చెప్పారు. అలాగే రాష్ట్రంలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. తన కోసం అలుపెరగకుండా కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని.. అలాగే గెలుపు కోసం కృషిచేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. - హనుమకొండ, డిసెంబర్ 1